కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -188 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 20-07-2026 సోమవారం పేజీలు : 4




# హైడ్రాకు రెండేండ్లు

**3,315 ఎకరాలు స్వాధీనం**

**రూ.1.50 లక్షల కోట్ల భూముల రక్షణ**

**1,378 అక్రమ నిర్మాణాలు కూల్చివేత**

**20 చెరువులకు కొత్త జీవం**

**1,810 ఎకరాల ప్రభుత్వ భూమి విముక్తి**

**రెండో ఏడాదిలోనే భారీ దూకుడు**

**1,200 పిటిషన్లతో న్యాయపోరాటం**

**మూడో ఏడాదిలోకి హైడ్రా**

**న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్):** హైడ్రా ఏర్పడి ఆదివారంతో రెండేండ్లు పూర్తి చేసుకుని మూడో ఏడాదిలోకి అడుగుపెట్టనుంది. రూ.1.50 లక్షల కోట్ల విలువైన 3,315 ఎకరాల విలువ భూమిని కాపాడింది. హైడ్రా చేపట్టిన చర్యల్లో అత్యధికంగా 1,810 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి విముక్తి చేసింది. చెరువుల వద్ద ఆక్రమణలు తొలగించి 454.11 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. 90.39 ఎకరాల పార్కు స్థలాలు, 62.11 ఎకరాల రోడ్లు, ఫుట్‌పాత్‌లు, అలాగే పబ్లిక్ ఓపెన్ ప్లేస్‌లకు సంబంధించి 26.31 ఎకరాలు స్వాధీనం చేసుకోగా, నాలాలపై ఆక్రమణలను తొలగించి 25.37 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. ఆక్రమణల తొలగింపులో భాగంగా రెండేళ్లలో 1,378 అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది.

1.20 లక్షల కోట్లు..

హైడ్రా ఏర్పడిన మొదటి సంవత్సరంలో రూ.30 వేల కోట్ల విలువైన భూములను కాపాడితే రెండో సంవత్సరంలో రూ.1.20 లక్షల కోట్ల విలువైన భూములను కాపాడింది. 2024 జూన్ 27న లోటస్ పాండ్‌లో ఫిలింనగర్‌లో కో ఆపరేటివ్ సొసైటీలో లోటస్ పాండ్ పార్క్ స్థలాన్ని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కూల్చడంతో మొదలైంది. అప్పటి వరకు జీహెచ్ఎంసీ ఈవీడీఎంగా ఉన్న ఈ విభాగాన్ని జులై 19న హైడ్రా గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతాది 2 లో..

# పదవులపై ఆశలు వద్దు

**గాంధీభవన్‌కు రావొద్దు**

**క్షేత్రస్థాయిలోనే ఉండాలి**

**ఆగస్టు 3 వరకూ ఫీల్డ్‌లోనే**

**వెనుకబడిన నియోజకవర్గాలపై ఫోకస్**

**మంత్రులదే పూర్తి బాధ్యత**

**పనిచేయకపోతే కఠిన చర్యలు**


2 లో

**న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్):** రాష్ట్రంలో శరవేగంగా కొనసాగుతోన్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి పురోగతిపై తెలంగాణ కాంగ్రెస్ ఉన్నత స్థాయి జూమ్ సమావేశం ప్రారంభమైంది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరుగుతున్న ఈ వర్చువల్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో టైం పాస్ చేస్తామంటే కుదరదు..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# గెలిపిస్తే ఉచిత వైద్యం, విద్య



# తెలుగు రాష్ట్రాలకు అలర్ట్

**ఐదు రోజుల భారీ వర్షాలు**

**అల్పపీడన ప్రభావం**

**పిడుగులు, ఈదురుగాలుల హెచ్చరిక**

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు**

**రైతన్నలకు ఊరట**

**తెలంగాణ, ఏపీలో వర్షాల జోరు**


2 లో

**న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్):** ఎల్ నినో ప్రభావంతో గత పది రోజులుగా వర్షాలు వెనకడుగు వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక సూచనలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో రాబోయే ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని, వర్షాల సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది.

# బీజేపీపై రాజాసింగ్ ఫైర్


2 లో

**ఈటల-సంజయ్ భేటీపై ప్రశ్నలు**

**కార్యకర్తల పరిస్థితి ఏంటి?**

**జీహెచ్ఎంసీపైనా ఘాటు వ్యాఖ్యలు**

**అధ్యక్షుడి చేతులు కట్టేశారా?**

**అధిష్ఠానానికి ప్రశ్నల వర్షం**

# బీజేపీ డోర్స్ ఓపెన్


2 లో

**నెల రోజుల్లో భారీ మార్పులు**

**వలసలపై అభయ్ సంకేతాలు**

**అందరి చూపు కమలంపైనే**

**సంజయ్-ఈటల భేటీపై స్పందన**

**అధికారమే బీజేపీ లక్ష్యం**

**తెలంగాణ రాజకీయాల్లో సంచలనం**

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

## అఖిలపక్ష భేటీ బహిష్కరణ


2 లో

**విపక్షాల వాకౌట్**

**నీట్ అంశంపై పట్టుబాటు**

**వాంగ్‌చుక్ నిరసన ప్రస్తావన**

**అయోధ్య అంశంపైనా డిమాండ్**

**ప్రభుత్వ తీరుపై అసంతృప్తి**

**పార్లమెంట్‌లో రచ్చకు సంకేతాలు**

# వాంగ్‌చుక్ భార్య కీలక నిర్ణయం

**హైకోర్టును ఆశ్రయించిన భార్య**

**వాంగ్‌చుక్ ఆరోగ్యం విషమం**

**ప్రైవేట్ ఆస్పత్రికి అనుమతి కోరుతూ**

**పోలీసులపై తీవ్ర అభ్యంతరం**

**అత్యవసర విచారణకు పిటిషన్**

**కదలికలపై ఆంక్షల ఆరోపణ**

2 లో

# ఎల్‌నినోపై ప్రభుత్వం అలర్ట్

**10 జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లు**

**ఐఏఎస్ అధికారులకు కీలక బాధ్యతలు**

**జూలై 20న జిల్లా పర్యటనలు**

**నీటి పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా నివేదికలపై సీఎం సమీక్ష**

**అన్ని శాఖల సమన్వయానికి ఆదేశాలు**



2 లో

**న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షపాతం, భూగర్భ జలాలు, సాగునీరు, తాగునీటి ఎద్దడి వంటి అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు 10 ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# సింగరేణి కార్మికులకు అన్యాయం

**2 వేల కార్మిక కుటుంబాలకు ఉద్యోగాలే లక్ష్యం**

**మెడికల్ బోర్డుపై కవిత తీవ్ర అసంతృప్తి**

**120 మందికే అవకాశం.. 28 మందికి సమాచారం లేదు**

**సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నిలదీసిన కవిత**

**ప్రతి నెలా రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలి**

**అవసరమైతే నిరవధిక దీక్షకు హెచ్చరిక**

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చీకటి ఒప్పందం

**యువతను రెండు పార్టీలు మోసం చేశాయి**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన ఒకేలా ఉంది**

**ఉద్యోగాలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ**

**అప్పులతో రాష్ట్రాన్ని ముంచేశారని విమర్శలు**

**నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేస్తున్నారని ఆరోపణ**

**ప్రభుత్వ అహంకారంపై ఏలేటి తీవ్ర వ్యాఖ్యలు**

**ఫేక్ హామీలతో అధికారంలోకి వచ్చారు**

2 లో

# పదవులపై ఆశలు వద్దు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో కూర్చొని కాలక్షేపం చేస్తామంటే కుదరదని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించినట్లుగా ప్రకటించిన సీఎం, దీనిని నాయకులంతా ఓ చక్కని అవకాశంగా తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 సమావేశాలు జరిగాయని, అయితే బాగా వెనుకబడిన నియోజకవర్గాలపై ఇప్పటికైనా నేతలు తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దు..

ఇక కార్పొరేషన్ చైర్మన్ పదవులు, పార్టీ పోస్టులు కావాలని ఎవరూ గాంధీభవన్ చుట్టూ తిరగొద్దని, అలాంటి వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వవద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రేపటి నుంచి ఆగస్టు 3 వరకు నాయకులు ఎవరూ గాంధీభవన్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. కొందరు నాయకులు హైదరాబాద్‌లోనే కూర్చొని క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని మండిపడ్డారు. వచ్చే 10 రోజులు ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలని పిలుపునిచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎస్ఐఆర్‌కు నియమించిన పార్టీ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశించారు.

ఆ బాధ్యత పూర్తిగా మంత్రులదే..

ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం నుంచి పది మంది ఇన్‌చార్జ్ మంత్రులు అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్‌పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని, ఈ కార్యక్రమం పూర్తి పర్యవేక్షణ, బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులదేనని స్పష్టం చేశారు. ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలని, ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్న చోట ఎంపీలు పనిచేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పార్టీ పరంగా ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్‌లుగా ఉన్న వారు నిరంతరం సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ నెల 30న ఎస్ఐఆర్‌పై మళ్లీ పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తామని, అసెంబ్లీల వారీగా నివేదికలు తీసుకుంటామని వెల్లడించారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, చైర్మన్లు కేవలం బీఎల్ఓల రిపోర్టుల మీద మాత్రమే ఆధారపడకుండా, పార్టీ పరంగా పనిచేస్తున్న బీఎల్ఏల రిపోర్టులను నిశితంగా పరిశీలించాలని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీజేపీ డోర్స్ ఓపెన్



న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): తెలంగాణలో బీజేపీ స్పీడ్ పెంచింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదేశాలతో స్టేట్ ఇంచార్జ్ అభయ్ పాటిల్ రంగంలోకి దిగారు. వచ్చి రాగానే ఆయన పార్టీలోని ముఖ్య నాయకుల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించి అందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన మీడియాలో మాట్లాడుతూ.. రానున్న నెల రోజుల వ్యవధిలో తెలంగాణ బీజేపీలో ఊహించని, అత్యంత కీలకమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా తాము త్వరలోనే డోర్స్ ఓపెన్ చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీల నుంచి ఎవరెవరు బీజేపీలోకి వస్తారో అంతా చూస్తారని అభయ్ పాటిల్ కామెంట్ చేశారు.

సంజయ్, ఈటల భేటీ ప్రత్యేకం కాదు..

అయితే, ఇటీవల పార్టీ సీనియర్ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య జరిగిన భేటీపై ప్రశ్నించగా.. అభియ్ పాటిల్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వారిద్దరి సమావేశంలో ప్రత్యేకం కాదని అన్నారు. రాబోయే రోజుల్లో అలాంటి ఊహించని సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో మరెన్నో జరగుతాయని అన్నారు. బీజేపీ జాతీయ నాయకత్వం, తమ అధినేత నితిన్ నబీన్ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు, వ్యూహాలతోనే తాను తెలంగాణలో క్షేత్రస్థాయిలో వర్క్ అవుట్ ప్రారంభించానని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే పరమావధిగా పార్టీని భారీ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లుగా అభయ్ పాటిల్ తెలిపారు.


# గెలిపిస్తే ఉచిత వైద్యం, విద్య



న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): తెలంగాణ రక్షణసేన పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత కోరుట్లలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే ఎంతపెద్ద రోగం వచ్చినా, ఎంత బిల్ అయినా కుటుంబంలో ప్రతిఒక్కరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందిస్తుందని అన్నారు. తాను ఈ మాట చెప్పిన వెంటనే అన్ని పార్టీలలోని అన్నలు, తండ్రులు తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్ తో అది సాధ్యం కాదని, డబ్బులు ఎక్కడ నుండి ఇస్తావని అంటున్నారని చెప్పారు.

నాయకులు అవినీతి సొమ్ము తినడం మానేస్తే పేదవాళ్లకు ఉచిత విద్య, వైద్యం అందుతాయని అన్నారు. ఇప్పుడున్న బడ్జెట్ తోనే ఉచిత వైద్యం, విద్య అందించవచ్చని లెక్కలతో సహా చెబుతానని వ్యాఖ్యానించారు. తన తల్లి పట్టుబట్టి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివించిందని, ఆమె దయతో అమెరికా వరకు వెళ్లి చదువుకున్నానని తెలిపారు. టీఆర్ఎస్ ను గెలిపిస్తే అదే తెలివితే విద్య, వైద్యం అందించి చూపిస్తానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ అవసరమైన పనులు చేసిపెడితే మరో పార్టీ పెట్టాల్సిన అవసరం ఎందుకు వస్తుందన్నారు. అవినీతి అన్యాయం జరుగుతున్నాయని చెప్పినందుకే బీఆర్ఎస్ తనను బయటకు గెంటేసిందన్నారు. ప్రజా ఉద్యమాలు చేసినందుకే తనను బయటకు పంపించారని తెలిపారు.

# బీజేపీపై రాజాసింగ్ ఫైర్



న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): వివాదాస్పద వ్యాఖ్యలతో బీజేపీ నుంచి బయటకు వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్ నిత్యం పార్టీలోని అంశాలను ఎండగడుతూ ఉన్నారు. ఈ క్రమంలో తాజా రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ బీజేపీలోని ఎంపీ ఈటల రాజేందర్, బండి సంజయ్ కలిస్తే పార్టీ అధికారంలోకి వస్తుందా అంటూ పార్టీ అధిష్టానాన్ని ఆయన ప్రశ్నించారు. అలాగే పార్టీలోని సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏంటని ఈ సందర్భంగా రాజాసింగ్ ప్రశ్నించారు. ఇక త్వరలో జరబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల అంశంపై మాట్లాడుతూ.. మూడు కార్పొరేషన్‌ల మేయర్లను గెలవడం కాదు.. ముందు ఒక కార్పొరేషన్‌లో సంగం కార్పోరేటర్లను గెలిచి చూపించాలని ఈ సందర్భంగా రాజా సింగ్ సూచించారు. అలాగే పార్టీ ఒక వ్యక్తి కోసమే పని చేయడం మంచిది కాదని, అధ్యక్షుడు రాంచందర్ రావు చేతులు కట్టేసి పని చేయమంటే ఎలా అంటూ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీ అధిష్ఠానానికి ప్రశ్నల వర్షం కురిపించారు.

# వాంగ్‌చుక్ భార్య కీలక నిర్ణయం




న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం తీవ్రంగా క్షీణిస్తున్న నేపథ్యంలో ఆయన సతీమణి గీతాంజలి అంగ్మో ఢిల్లీ హైకోర్టు ను ఆశ్రయించారు. నీట్ (యూజీ) పరీక్షల అక్రమాలు, పేపర్ లీకేజీలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న వాంగ్‌చుక్‌ను పోలీసులు శనివారం సఫ్దర్‌జంగ్ ప్రభుత్వాసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వాంగ్‌చుక్‌ను ఉంచడాన్ని ఆయన భార్య తప్పుబట్టింది. ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టులో అత్యవసర విచారణ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇది వైద్యం అందించడం కాదని, చట్టవిరుద్ధమైన నిర్బంధమని తీవ్ర ఆరోపణలు చేసింది. ఆసుపత్రి ఫ్లోర్‌లో దాదాపు 30 మంది, ఆసుపత్రి ప్రాంగణంలో 100 మందికి పైగా పోలీసులు మోహరించి తమ కదలికలపై తీవ్ర ఆంక్షలు విధిస్తున్నారని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కనీసం తమ న్యాయవాదులు, ఇప్పటి వరకు చికిత్స అందించిన వైద్యులను కలిసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్బంధం నుంచి తన భర్తను విడుదల చేసి, తమకు నచ్చిన ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లేలా అనుమతిని ఇవ్వాలని గీతాంజలి అంగ్మో హైకోర్టును అభ్యర్థించారు.

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చీకటి ఒప్పందం



న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ రెండు పార్టీలు యువతు మోసం చేశాయని బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ స్టేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. శనివారం బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తొమ్మిదిన్నరేళ్లు యువతకు బీఆర్ఎస్ ఎన్ని ఉద్యోగాలిచ్చింది? ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన ఒకేలా ఉందని ఈ రెండు పార్టీల్లో ఒకరికి అధికార దాహం, మరొకరికి ధన దాహంతో ఉన్నారని ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. యువత విషయంలో కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, అధికారం కోల్పోయిన బాధను వెళ్లిబుచ్చుకుంటున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఔరంగజేబులా.. కేటీఆర్ ఆదిల్ షాలా వ్యవహరిస్తున్నారని వీరిని ఓడించేందుకు ఛత్రపతి శివాజీలా మోడీ వస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతను ఓటు బ్యాంక్ గా చూడవద్దన్నారు.

ఉద్యోగాలు ఇవ్వమంటే ఎండ్రిన్ తాగి చావమంటారా?:


కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి జగన్నాటకం ఆడుతున్నాయని, రెండు పార్టీలు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాయన్నారు. 54 వేల కోట్లు సింగరణి బకాయిలు పెట్టారని 12 వేల కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి లక్షల కోట్ల బకాయిలు పెట్టిన ఈ రెండు పార్టీలు ఒకరు తిడితే మరొకరు ఏడ్చినట్లు నాటకం ఆడుతున్నాయని దుయ్యబట్టారు. అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఫేక్ గాంధీలకు తీసుకువచ్చి డిక్లరేషన్లు ఇప్పించారని ఇప్పుడు ఉద్యోగాలు భర్తీ చేయాలని అడిగితే నిరుద్యోగులపై లాఠీలు ఝుళిపిస్తున్నారని మండిపడ్డారు. 20 వేల పోలీసు ఉద్యోగాలు ఇవ్వమంటే ఎండ్రిన్ తాగి చామంటున్న రేవంత్ రెడ్డికి ఎందుకింత అహంకారం అని ప్రశ్నించారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు అఖిలపక్ష భేటీ బహిష్కరణ

న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు సమావేశం నుంచి మధ్యలోనే వాకౌట్ చేశారు.

ఇక సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్షల అక్రమాలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై పార్లమెంట్‌లో ఖచ్చితంగా చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. అదేవిధంగా వాటితో పాటు లడఖ్‌కు స్పెషల్ స్టేటస్ కోరుతూ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న నిరసనలు, అయోధ్య రామాలయం పరిసరాల్లో కురిసిన వర్షాలకు రోడ్లు, మౌలిక వసతులు దెబ్బతినడం, విరాళాల చోరీ వంటి కీలక అంశాలను ఎజెండాగా మార్చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, తాము లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం నుంచి సరైన స్పందన లభించకపోవడంతో సమావేశాన్ని బహిష్కరిస్తూ 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాల నేతలంతా మీటింగ్ నుంచి బయటకు వచ్చేశారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాకముందే అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ స్థాయిలో విభేదాలు భగ్గుమనడంతో.. రాబోయే పార్లమెంట్ సభలు తీవ్ర గందరగోళం మధ్య సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సింగరేణి కార్మికులకు అన్యాయం




న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 2 వేల మంది కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇచ్చే వరకు తెలంగాణ రక్షణ సేన ఉద్యమిస్తుందని ఆపార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మెడికల్ బోర్డు నిర్వహించకుంటే నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ రక్షణ సేన హెచ్చరించడంతో ప్రభుత్వం రెండు రోజుల పాటు నామమాత్రంగా మెడికల్ బోర్డు నిర్వహించిందన్నారు. 2 వేల మంది కార్మికులు మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తుంటే కేవలం 120 మంది కార్మికుల పేర్లు మాత్రమే ప్రకటించిందని, అందులోనూ 28 మంది కార్మికులకు తమను మెడికల్ బోర్డుకు పిలిచారనే సమాచారం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇవాళ ఓ వీడియో రిలీజ్ చేసిన కవిత రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ఇంత అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తున్నారు?:

మెడికల్ బోర్డుకు పిలిచిన వారిలో కేవలం 20 శాతం మందినే అన్ ఫిట్ చేశారని సింగరేటణిని కాపాడాలని, కార్మికులకు మంచి చేయాలని వారికి భరోసా ఇవ్వాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. కాంట్రాక్టర్ల నుంచి వచ్చే కమీషన్లకు సీఎం, డిప్యూటీ సీఎం కక్కుర్తి పడి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మాదిరిగానే అన్ ఫిట్ ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు సిగ్గుతో తలదించుకోవాలని, కార్మికులకు అన్యాయం జరుగుతుంటే సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు? మీరు మీ ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుంటరా? బతిమాలుకుంటరా? అనేది మీరే నిర్ణయించుకుని ప్రతినెలా రెండు సార్లు మెడికల్ బోర్డు పెట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలను నిలదీయాలని హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన క్యాడర్?కు పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాలకు అలర్ట్

మొదటి పేజీ తరువాయి



కాగా ఈ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ ప్రకారం.. ఆదివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక సోమవారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలలో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద నిలబడవద్దని, మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది.

తెలంగాణలో సైతం రాబోయే మూడు నుంచి ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిస్తే.. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గత కొన్ని రోజులుగా తీవ్ర ఉక్కపోత, ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకు, వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలకు ఈ వర్ష సూచన కాస్త ఊరటనిచ్చే విషయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్‌నినోపై ప్రభుత్వం అలర్ట్




న్యూస్ డెస్క్, 19 జూలై (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షపాతం, భూగర్భ జలాలు, సాగునీరు, తాగునీటి ఎద్దడి వంటి అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు 10 ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. స్పెషల్ ఆఫీసర్లు తమకు కేటాయించిన జిల్లాల్లో వర్షపాతం, జలాశయాల్లో నీటి మట్టాలు, భూగర్భ జలాల స్థాయిలు, తాగునీటి లభ్యత, వ్యవసాయ, ఉద్యాన పంటల పరిస్థితి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను నిరంతరం పరిశీలించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను జూలై 20న సందర్శించాలని, ఆయా జిల్లాలకు ఇన్‌చార్జులుగా ఉన్న మంత్రులతో కలిసి జిల్లా స్థాయి సమీక్ష సమావేశాల్లో పాల్గొని, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని సూచించింది. ఈ సమావేశాలు ప్రభుత్వం నిర్దేశించిన అజెండా ప్రకారం నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది.

జిల్లాల వారీగా నియమితులైన ప్రత్యేక అధికారులు:

హైదరాబాద్: జయేష్ రంజన్
రంగారెడ్డి: వికాస్ రాజ్
కరీంనగర్: బెన్హర్ మహేష్ దత్ ఎక్కా
మెదక్: ఎ.వాణి ప్రసాద్
నిజామాబాద్: డాక్టర్ యోగితా రాణా
నల్గొండ: హరిచందన దాసరి
ఆదిలాబాద్: కె.ఇలంబరితి
వరంగల్: ఎ.శ్రీదేవసేన
మహబూబ్‌నగర్: వి.పి. గౌతమ్
ఖమ్మం: అనుదీప్ దురిశెట్టి

జిల్లా నివేదికల అనంతరం సీఎం సమీక్ష:

గత శుక్రవారం జరిగిన భేటీలో ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ చర్చించింది. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎన్‌నినో ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అధ్యక్షతన వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని కేబినెట్ సూచించింది. అలాగే అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులు, వెంటనే చేపట్టాల్సిన చర్యలు తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. జులై 20న ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. ఇన్ చార్జి మంత్రితో పాటు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి ఈ బాధ్యతలు అప్పగించాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు తాజాగా ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల వారీగా ఏఐఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది.

# హైడ్రాకు రెండేండ్లు..3,315 ఎకరాలు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి


మొదటిలో కాలంలో 581 ఆక్రమణలను తొలగించి 499 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రెండో ఏడాదిలో 801 ఆక్రమణలు తొలగించి ఏకంగా 2,812 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది.

20 చెరువులు..

రెండేండ్లలో 20 చెరువులకు సంబంధించిన ఆక్రమణలను తొలగించి అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. వీటిలో ఇప్పటికే ఆరు చెరువులను అభివృద్ధి చేసింది. మరో 14 చెరువులను రెండో దశలో అభివృద్ధి చేయాలని హైడ్రా నిర్ణయించింది. మొదటి దశలో ఆరు చెరువులను హైడ్రా అభివృద్ధి చేయగా, ఇందులో ఇప్పటికే బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్ల చెరువు, బమ్రుక్ ఉద్దౌలా ఈ మూడు చెరువులు అందుబాటులోకి వచ్చాయి. మరో మూడు చెరువులు అందుబాటులోకి రానున్నాయి. అలాగే రెండో విడతలో 14 చెరువుల పనులను హైడ్రా చేపట్టింది. వీటికి తోడు క్యూర్ పరిధిలో నలు దిక్కుల నాలుగు చెరువులను మినీ ట్యాంక్ బండ్‌లా డెవలప్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఆదేశించింది. ఈ మేరకు రూ.227.98 కోట్లకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఈ నిధులతో ఫాక్స్ సాగర్, అమీన్‌పూర్ చెరువు, అంబర్ చెరువు, సరూర్‌నగర్ చెరువులకు మినీ ట్యాంక్ బండ్‌లను ఏర్పాటు చేయడానికి హైడ్రా కసరత్తు చేస్తోంది.

1200 పిటిషన్లు...

హైడ్రాకు వ్యతిరేకంగా ఏకంగా 1200 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిలో 900 కేసులను కోర్టుల్లో హైడ్రా అధికారులు, అడ్వకేట్లు పరిష్కరించుకుంటూ వచ్చారు. మిగిలిన కేసులు ట్రయల్‌లో ఉన్నాయి. భూవివాదాలు, యాజమాన్య హక్కులు, కూల్చివేతల చట్టబద్ధత వంటి అంశాలపై న్యాయపరమైన పోరాటం కొనసాగుతోంది.



# అడ్వకేట్‌గా హైకోర్టులో అడుగుపెట్టనున్న విద్యార్థి నాయకుడు



పొదలకూరు(బిఎన్ఎస్):- ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలానికి చెందిన రాష్ట్రస్థాయి విద్యార్థి నాయకుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు సర్వేపల్లి విశ్వరూపాచారి ఉత్తీర్ణత సాధించారు. గత నెల 7వ తేదీన తిరుపతిలో నిర్వహించిన ఏఐబీఈ పరీక్షకు హాజరైన విశ్వరూపాచారి, ఇటీవల విడుదలైన ఫలితాల్లో విజయాన్ని నమోదు చేసుకున్నారు. ఈ విజయంతో ఆయన న్యాయవాద వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అడ్వకేట్‌గా సేవలు అందించనున్నారు.

## తూర్పు గోదావరి లో మొదటి కరోనా కేసు నమోదు

రాజమహేంద్రవరం లో 21 ఏళ్ల యువకుడికి కరోనా పాజిటివ్ గుర్తించారు. జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నారు. ఏపీలో ఇప్పటివరకు 16 కరోనా కేసులు నమోదు అయ్యాయి. వివిధ ఆస్పత్రుల్లో అయిదుగురు చికిత్స పొందుతున్నారు. హోం ఐసోలేషన్‌లో నలుగురు. కరోనా నుంచి కోలుకున్న వారు ముగ్గురు ఉన్నారు. ఇప్పటివరకు కోవిడ్‌తో నలుగురు మృతి చెందారు.

## మైదుకూరు పోలీస్ ఆధ్వర్యంలో గ్రామ సభలు



కడపజిల్లా జూలై 19 (బిఎన్ఎస్ న్యూస్) : కడపజిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు గ్రామాలను సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశించారు. అందులో భాగంగా మైదుకూరు అర్బన్ పరిధిలోని వీఆర్వో కాలని, జాండ్లవరం, మరియు జగనన్న కాలనీ, జీవిసత్రంలలో మైదుకూరు డిఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి మాట్లాడుతూ.. పేకాట, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయిస్తే అటువంటి వారిపై పోలీసు శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు, చీటింగ్ , సోషల్ మీడియా పోస్టులు, పోక్సో కేసుల వంటి వాటిపై గ్రామసభలు నిర్వహించారు. అదేవిధంగా నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. నేరాల నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ప్రజలు కూడా మీ గ్రామాలలో ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్నా, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి తెలియజేశారు. అందరూ కలసి మెలసి ఉండాలని సూచించారు.

## కడప నగరంలో సందడి చేసిన యాంకర్ లాస్య



బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 19:
ప్రముఖ యాంకర్ లాస్య కడప నగరంలో హరిత హోటల్ లో రెండు రోజుల పాటు టిసిఎస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాస్య తెలియజేస్తూ.. ప్రతిఒక్కరు టిసిఎస్ ఎగ్జిబిషన్ కు రావాలని కోరుకుంటున్న అని యాంకర్ లాస్య తెలిపారు. ఈ క్రమంలో లాస్య ను చూసేందుకు పెద్ద ఎత్తున కడప నగర ప్రజలు, అభిమానులు, తరలివస్తున్నారు. యాంకర్ లాస్య మాట్లాడుతూ.. కడప ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ, అభిమానాలు ఎప్పటికీ మరువలేనివి అన్నారు. కడప బిడ్డగా నన్ను ఆదరించినందుకు పేరు,పేరునా ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు యాంకర్ లాస్య.

## వర్షాభివృద్ధి కోసం పిట్లం శివాలయంలో గుడి నింపుడు మహోత్సవం

### నేడు ప్రత్యేక పూజలు, 21న మహా అన్నప్రసాద వితరణ




బిఎన్ఎస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, జూలై 19: సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సర్వలోక క్షేమం చేకూరాలని ఆకాంక్షిస్తూ పిట్లం చెరువుకట్టలోని పరమేశ్వరాలయంలో గుడి నింపుడు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. జూలై 20 (సోమవారం) ఉదయం 8 గంటలకు భగవంతుని నామస్మరణ మధ్య పవిత్ర గుడి నింపుడు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపింది. కార్యక్రమంలో పాల్గొనే భక్తులు తమ ఇళ్ల నుంచి ఖాళీ బిందె తీసుకురావాలని సూచించింది. అదే రోజు రాత్రి 8 గంటలకు భక్తి గీతాలతో భజన కార్యక్రమం నిర్వహించనుండగా, జూలై 21 (మంగళవారం) మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఈ పవిత్ర ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని అనుగ్రహం పొందాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి..!



బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 19 : ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. వల్లూరు మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ప్రభుత్వం మంజూరు చేసిన వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్‌డ్రెస్సులు, ఒక స్వెటర్, బెడ్‌షీట్, రగ్గు, టవల్‌ను అందజేసింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వస్తువులను పంపిణీ చేసిన అనంతరం. నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధి కోసమేనని, అలాంటి విలువైన అవకాశాలను వృథా చేయకుండా సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయపాలన, పట్టుదల ఎంతో ముఖ్యమని, ఇవే భవిష్యత్తులో విజయానికి పునాది రాళ్లుగా నిలుస్తాయని చెప్పారు..

హెచ్‌డబ్ల్యూఓ ఎల్. వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసిన వస్తువులు విద్యార్థుల సౌకర్యార్థమేనని, వాటిని జాగ్రత్తగా ఉపయోగించి సంరక్షించుకోవాలని సూచించారు. వసతి గృహంలో పరిశుభ్రతను పాటిస్తూ చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రమణారెడ్డి, సురేష్, ఓబులేష్ యాదవ్, మాధవరెడ్డి, వెంకటసుబ్బయ్య, హాస్టల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో చలో విజయవాడ వాల్ పోస్టర్

బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 19:
మైదుకూరు సెక్షన్ పరిధిలోని ఏపీ విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో చలో విజయవాడ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్యుత్ శాఖలో సుదీర్ఘంగా చాలి,చాలని జీతాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సర్వీస్, విద్యార్హతలను పరిగణలోకి తీసుకొని వారిని తక్షణమే ఖాళీ పోస్టులలో భర్తీ చేయాలని ఏపీ విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నాయబ్ రసూల్, జిల్లా అధ్యక్షులు బిఎన్. నాగసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికుల కు తెలంగాణ తరహాలో 48 వేల రూపాయలు వేతనం చెల్లించాలని, మరియు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సర్వీసు ఆధారంగా రెగ్యులర్ చేయాలని, వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు నాగ మల్లయ్య మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న జూనియర్ లైన్మెన్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన తెలియజేశారు. అలాగే టాటా ఏఐజి పాలసీ చాలా అధ్వానంగా ఉందని దీనిపైన యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పాలసీ వలన కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సందర్భంగా తెలియజేశారు.

మైదుకూరు డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది నెలలుగా ఓ అండ్ ఎం కార్మికులకు నిలిచిపోయిన ప్రమోషన్లు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కాశీనాయన, కలసపాడు సెక్షన్లకు అదనంగా లైన్ఇన్స్పెక్టర్ పోస్టులు కేటాయించాలని వారు తెలిపారు.. మైదుకూరు డివిజన్ నాయకులు గుద్దేటి సుబ్బరాయుడు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్నటువంటి 4 డిఎలను వెంటనే విడుదల చేయాలని, అలాగే 2026 లో పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్ లైన్మెన్ లను ఏఎల్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో మనోజ్, పెద్ద నాగేంద్ర, రాము పాల్గొన్నారు.




# ఎర్రగుంట్లలో గంజా రవాణాచేస్తున్న వ్యక్తులు అరెస్ట్




బిఎన్ఎస్ న్యూస్ కడపజిల్లా జూలై 19:
కడపజిల్లా ఎస్పి నచికేత్ విశ్వనాథ్, జమ్మలమడుగు డిఎస్పి ఆదేశానుసారం ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ ఎర్రగుంట్లలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఎర్రగుంట్ల టౌన్ పరిధిలోని వైజంక్షన్ సమీపంలో అక్రమంగా గంజాయి కలిగి ఉన్న ముగ్గురు యువకులను ఆదివారం మధ్యాహ్నం ఎర్రగుంట్ల పోలీసులు అరెస్ట్ చేసినట్లు స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి 3 స్మార్ట్ మొబైల్ ఫోన్లు,1,900 నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. రాబడిన సమాచారంతో వై జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టగా ఈ ముగ్గురు యువకులు గంజాయితో పట్టుబడ్డారు అన్నారు. విచారణలో వీరు గుంతకల్లుకు చెందిన షికారి కాలనీ నివాసితులైన కమల, మధుమతి, జీవ అనే వ్యక్తుల వద్ద నుండి ఈ గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించారు.

గంజాయి సరఫరా చేసిన మిగతా ముద్దాయిలు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని ఇన్స్పెక్టర్ తెలిపారు. తల్లి, తండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని పిల్లల యొక్క సెల్ ఫోన్, నడవడిక ను పరిశీలించి వారిభవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. అక్రమ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎర్రగుంట్ల ఎస్ఐ ప్రజలను ఉద్దేశించి తెలిపారు.


# ఫోర్జరీ కేసులో ఎన్‌టీవీ నరేంద్ర చౌదరి

హైదరాబాద్, జూలై 19: ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'ఎన్‌టీవీ' వ్యవస్థాపకుడు తుమ్మల నరేంద్ర చౌదరి పెద్ద చిక్కుల్లో పడ్డారు. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ఎన్నికలకు సంబంధించిన పత్రాల ఫోర్జరీ వ్యవహారంలో ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నరేంద్ర చౌదరితో పాటు మరో ఐదుగురిని నిందితులుగా పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నగరంలో సంచలనంగా మారింది.

ఈ వివాదానికి సంబంధించి జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ మాజీ అధ్యక్షుడు కె. సురేందర్ రెడ్డి పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. జెహెచ్ఐసీ ఎన్నికల్లో నరేంద్ర చౌదరిని రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమించుకునేందుకు, ఆయన ఆదేశాల మేరకు ఐదుగురు వ్యక్తులు కలిసి పాత కమిటీకి సంబంధించిన కీలక పత్రాలను ఫోర్జరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో సిహెచ్. వసంత్ కుమార్, టి. ప్రద్యుమ్న కుమార్ రెడ్డి, సిహెచ్. జగ్గారావు, ఎం. జనార్ధన్ రెడ్డి, ఎ. సురేష్ రెడ్డిలను వరుసగా ఏ1 నుంచి ఏ5 నిందితులుగా పోలీసులు చేర్చారు.

నిందితులు పాత కమిటీ సభ్యులతో పాటు, మాజీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి సంతకాన్ని కూడా ఫోర్జరీ చేశారని ఆరోపణలు వచ్చాయి. నరేంద్ర చౌదరిని రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఆమోదించినట్లు చూపేందుకు వీలుగా మినిట్స్ బుక్ లో తప్పుడు పేరాను చేర్చి, దానిపై నకిలీ సంతకం పెట్టారని ఫిర్యాదుదారు వివరించారు. దీనితో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్‌ను నమ్మించేందుకు "నో డిస్ప్యూట్ లెటర్" పేరుతో మరొక నకిలీ పత్రాన్ని కూడా సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో బట్టబయలు చేశారు.

ఈ ఫోర్జరీ వ్యవహారం ద్వారా నరేంద్ర చౌదరి నేరుగా లబ్ధి పొందారని, ఫోర్జరీ పత్రాల ఆధారంగా జరిగిన ఎన్నికలు చట్టబద్ధంగా చెల్లవని ఫిర్యాదుదారులు స్పష్టం చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర చౌదరి, అప్పటి అధ్యక్షుడిని బెదిరించి క్లబ్ సాఫ్ట్‌వేర్ యాక్సెస్‌ను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. అర్హత లేని వారికి ఓటు హక్కు కల్పించడం, సస్పెండ్ అయిన వారిని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులుగా మార్చడం, అర్హులైన అభ్యర్థులను పోటీ చేయకుండా అడ్డుకుని, అసలు ఎన్నికలు జరగకముందే ఏకగ్రీవమైనట్లు ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆరోపణలు గుప్పించారు.



కేవలం ఎన్నికల అక్రమాలే కాకుండా, జూబ్లీహిల్స్ క్లబ్‌కు చెందిన రూ. 75 లక్షల భారీ నిధులను నరేంద్ర చౌదరి తన సొంత ప్రయోజనాల కోసం, కోర్టు కేసుల ఖర్చుల కోసం దుర్వినియోగం చేశారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద నరేంద్ర చౌదరి సహా ఆరుగురిపై కేసు నమోదు చేసి, పోలీసులు ప్రస్తుతం లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

# సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బిఎల్ఓలు, బిఎల్ఏల ఘన సన్మానం

బిఎన్ఎస్:జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా 100% ఎన్యూమరేషన్ ఫార్మ్స్ పూర్తి చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసిన బిఎల్ఓలు మరియు బిఎల్ఏ లను జిల్లా ప్రధాన కార్యదర్శి, దిశా కమిటీ సభ్యులు మరియు న్యాయవాది వద్దేపల్లి శ్రీనివాసన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలంలోని బూత్ నెంబర్ 96 (బిఎల్ఓ ఇందిరమ్మ, బిఎల్ఏ2 పుంద్ర విజయ్ రెడ్డి), 97 (బిఎల్ఓ సుమలత, బిఎల్ఏ 2 పాతర్ల మహేష్), జోగినిపల్లి గ్రామంలోని బూత్ నెంబర్ 117 (బిఎల్ఓ వనజ, బిఎల్ఏ 2 కనికారపు రాజేశం), 118 (బిఎల్ఓ కృష్ణవేణి, బిఎల్ఏ 2 కందుల శ్రీనివాస్), సర్ఫరాజ్ పూర్ బూత్ నెంబర్ 112 (బిఎల్ఓ కె. రాధా, బిఎల్ఏ 2 తాలూకా రవి), ఐలాపూర్ బూత్ నెంబర్ 106 (బిఎల్ఏ 2 అలుకూరి నందిని), మరియు తిమ్మాయిపల్లి తండా బూత్ నెంబర్ 110 (బిఎల్ఏ2 మారుపాక రిషిత్)లను ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి, మొక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీలోపు తమకు కేటాయించిన డిజిటలైజేషన్ ప్రక్రియను 100% పూర్తి చేసే ప్రతి బిఎల్ఓ మరియు బిఎల్ఏ 2లను ఇదే విధంగా ఘనంగా సన్మానిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంచరి విజయ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మరియు జోగినిపల్లి సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, పైడిమడుగు సర్పంచ్ బడుగు భూమేష్, ఎస్ఐఆర్ మండల ఇంచార్జ్ బొలిశెట్టి రాజేందర్, సీనియర్ నాయకులు అంబల్ల సుదర్శన్, వెంకట రెడ్డి రాజు, మల్లేష్ యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి 'మౌన ధ్యాన తపో దీక్ష'



రమణేశ్వరం (బిఎన్ఎస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన రమణేశ్వరంలో ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టం ఆవిష్కృతం కానుంది. క్షేత్ర పీఠాధిపతి, ప్రముఖ సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి సరికొత్త పంథాలో 'మౌన ధ్యాన తపో దీక్ష'ను చేపట్టనున్నారు. లోక కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ, విశ్వశాంతి కోసమే ఆయన ఈ కఠినమైన తపస్సుకు ఉపక్రమిస్తున్నట్లు ఆశ్రమ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి.

ఈ మౌన ధ్యాన తపో దీక్ష సోమవారం నుంచి ప్రారంభమై, వరుసగా తొమ్మిది రోజుల పాటు అత్యంత నిష్ఠతో, కఠిన నియమాల మధ్య సాగనుంది. ఈ తొమ్మిది రోజుల పాటు సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి బాహ్య ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోరు.





ఎవరితోనూ మాట్లాడకుండా, పూర్తిగా మౌన వ్రతాన్ని ఆచరిస్తూ నిరంతరాయంగా ధ్యానంలోనే గడపనున్నారు. ఆధ్యాత్మిక శాస్త్రంలో మౌనానికి ఉన్న ప్రాధాన్యతను చాటిచెప్పడమే ఈ దీక్ష ఉద్దేశమని ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. నిరంతర మాటల వల్ల ఖర్చయ్యే ప్రాణశక్తిని మౌనం ద్వారా పొదుపు చేసి, దానిని అంతర్ముఖ ప్రయాణానికి, భగవత్ చింతనకు ఉపయోగించవచ్చని గురుదేవులు భావిస్తున్నారు. ఆత్మశక్తిని పెంపొందించుకోవడానికి ఈ తొమ్మిది రోజుల తపస్సు ఎంతగానో తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.

ఈ తపో దీక్షకు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, దీనిని కేవలం గురుదేవులకే పరిమితం చేయకుండా భక్తులను సైతం భాగస్వాములను చేయడం. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి పొందేందుకు ఈ 'మౌన ధ్యాన తపో దీక్ష'ను ఒక సాధనగా మలచుకోవచ్చని సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి పిలుపునిచ్చారు. భక్తులు తమ తమ గృహాలలో ఉంటూనే, నిత్యం కనీసం కొన్ని గంటల పాటైనా మౌనాన్ని పాటిస్తూ ధ్యానం చేసుకోవచ్చని గురుదేవులు సూచించారు. ఆధునిక కాలంలో మనుషులు కోల్పోతున్న అంతర్గత ప్రశాంతతను, మానసిక స్థైర్యాన్ని తిరిగి సంపాదించుకోవడానికి ఈ తొమ్మిది రోజుల సాధన ఒక చక్కని మార్గమని ఆయన తన సందేశంలో వివరించారు.

ఈ తపో దీక్ష ప్రారంభం కానుండటంతో రమణేశ్వరం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. గురుదేవుల ఆశ్రమం అంతా ధ్యాన అనుకూల వాతావరణాన్ని తలపిస్తోంది. ఎటు చూసినా ప్రశాంతత, ఆధ్యాత్మిక తరంగాలు అలముకున్నాయి. దూరాభారాల నుంచి తరలివచ్చిన సాధకులతో ఆశ్రమ ప్రాంగణం భక్తిమయంగా మారింది. దీక్షా కాలంలో ఆశ్రమానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మరియు వారి ధ్యాన సాధన కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సరిగ్గా తొమ్మిదవ రోజున సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి తన కఠిన మౌన వ్రతాన్ని విరమించనున్నారు. తొమ్మిది రోజుల సుదీర్ఘ తపస్సు అనంతరం ఆయన తన మౌనాన్ని వీడి, భక్తులకు విశేష అనుగ్రహ భాషణం చేయనున్నారు. ఆ తపోశక్తితో కూడిన గురుదేవుల మాటలను వినడానికి, వారి దివ్య ఆశీస్సులు అందుకోవడానికి భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. దీక్ష ముగింపు రోజున భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఆశ్రమ కమిటీ స్థానిక అధికారుల సహకారంతో అన్ని రకాల వసతులను కల్పిస్తోంది

# సినిమా న్యూస్

## భయపెట్టేందుకు వస్తున్న '418'

భారీ బడ్జెట్ కమర్షియల్ సినిమాలు, పాన్ ఇండియా బ్లాక్ బస్టర్లతో టాలీవుడ్‌లో తిరుగులేని బ్యానర్‌గా దూసుకుపోతున్న మైత్రీ మూవీ మేకర్స్.. ఈసారి సరికొత్త జోనర్‌తో ప్రేక్షకులను భయపెట్టేందుకు సిద్ధమయ్యారు. వారు నిర్మిస్తున్న లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ మూవీ '418'. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, షూటింగ్ కంప్లీట్ గ్లింప్స్ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ '418' చిత్రాన్ని జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఈ అప్‌డేట్ ఇస్తూ.. 'ఈ తలుపు వెనుక మీ భయాలన్నింటికీ ఆరంభం ఉంది..' అంటూ ఒక ఇంట్రెస్టింగ్ క్యాప్షన్‌ను కూడా జత చేశారు. అంతేకాకుండా ఓ అమ్మాయి జుట్టు వీరబోసుకుని చీకటిలో కూర్చుని ఉన్న పోస్టర్‌ను షేర్ చేశారు.

ఇది సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో సోషల్ మీడియా ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రీతి పగడాల ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఆమెతో పాటు చరణ్ లక్కరాజు, సూర్యరాజ్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. సినిమా అంతా ఉత్కంఠ రేపే థ్రిల్లర్ అంశాల చుట్టూనే సాగుతుందని చిత్ర బృందం నమ్మకంగా చెప్తోంది. ఈ చిత్రానికి కీర్తన్ నాడగౌడ కథ అందించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహించారు. అన్నిటికంటే ముఖ్యంగా, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సపోర్ట్ అందించడం విశేషం. అయితే ఇది మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రాబోతున్న మొట్టమొదటి హారర్ థ్రిల్లర్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




## 'ఆర్‌ఆర్‌ఆర్' రికార్డు పదిలం




సినీ పరిశ్రమలో కొన్ని చిత్రాలు విడుదలై అద్భుతమైన రికార్డులను సృష్టిస్తుంటాయి. కాలక్రమేణా వాటిలో కొన్ని రికార్డులు ఇతర సినిమాల పేరిట నమోదవుతుంటే, మరికొన్ని మాత్రం ఎన్నేళ్లు గడిచినా చెక్కుచెదరకుండా నిలిచి ఉంటాయి. అలాంటి అరుదైన రికార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరట కూడా ఓ రికార్డ్ ఉంది. 2022లో విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 1,300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఘన విజయాన్ని అందుకుంది. అనంతరం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. దీంతో 46.2 మిలియన్ వ్యూస్‌తో నెట్‌ఫ్లిక్స్‌లో అత్యధికంగా వీక్షించబడిన భారతీయ చిత్రంగా ఆర్‌ఆర్‌ఆర్ తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఎన్నో భారతీయ సినిమాలు నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైనప్పటికీ, ఇప్పటివరకు ఏ చిత్రం కూడా ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును అధిగమించలేకపోయింది. ఇటీవల ధురంధర్ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చిన తర్వాత ఈ రికార్డును బద్దలు కొట్టే అవకాశాలు కనిపించాయి. అయితే ప్రస్తుతం ఆ చిత్రం 38.6 మిలియన్ వ్యూస్ మాత్రమే సాధించి, ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతోంది.

## ప్రిన్స్ పెళ్లి ఫిక్స్

గత కొద్ది కాలంగా సినీ సెలబ్రిటీలు ఒక్కొక్కరిగా పెళ్లిళ్లు చేసుకుంటూ బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తున్నారు. కొందరు అందరినీ పిలిచి గ్రాండ్‌గా పెళ్లి చేసుకుంటుంటే.. మరికొందరు మాత్రం చడీ చప్పుడు కాకుండా సీక్రెట్‌గా పెళ్లిళ్లు చేసుకొని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. తాజాగా, ఇదే లిస్ట్‌లోకి టాలీవుడ్ యంగ్ హీరో ప్రిన్స్ కూడా చేరిపోయాడు. నీవలెనే, బస్ స్టాప్ వంటి సినిమాలతో ఎంతోమంది అమ్మాయిల కలల రాకుమారుడిగా క్రేజ్ దక్కించుకున్న ప్రిన్స్.. ఓ వైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రముఖ రియాలిటీ షో బిగ్‌బాస్ తెలుగు మొదటి సీజన్‌లోనూ పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే తన వ్యక్తిగత జీవితంలో ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. సాయి మాచిరాజు అనే అమ్మాయితో గత నెల ప్రిన్స్ ఎవరికీ తెలియకుండా సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకున్నారు.



తాజాగా ఈ విషయానికి సంబంధించినంoooooo ఒక బ్యూటిఫుల్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. తాను కూడా త్వరలోనే ఓ ఇంటివాడిని కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. గత ఏడాది ఒక కామన్ ఫ్రెండ్ పెళ్లిలో తామిద్దరం మొదటిసారి కలుసుకున్నామని, ఆ తర్వాత మంచి స్నేహితులమయ్యామని ప్రిన్స్ చెప్పారు. అలా ఒకరినొకరు అర్థం చేసుకొని, నచ్చి ఇప్పుడు నిశ్చితార్థం చేసుకున్నామని.. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. వీరి పెళ్లి ఈ ఏడాది ఆగస్టు 24న న్యూజిలాండ్‌లో చాలా గ్రాండ్‌గా జరగబోతున్నట్లు తెలుస్తోంది. ప్రిన్స్ పెళ్లి ఫిక్స్

గత కొద్ది కాలంగా సినీ సెలబ్రిటీలు ఒక్కొక్కరిగా పెళ్లిళ్లు చేసుకుంటూ బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తున్నారు. కొందరు అందరినీ పిలిచి గ్రాండ్‌గా పెళ్లి చేసుకుంటుంటే.. మరికొందరు మాత్రం చడీ చప్పుడు కాకుండా సీక్రెట్‌గా పెళ్లిళ్లు చేసుకొని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. తాజాగా, ఇదే లిస్ట్‌లోకి టాలీవుడ్ యంగ్ హీరో ప్రిన్స్ కూడా చేరిపోయాడు. నీవలెనే, బస్ స్టాప్ వంటి సినిమాలతో ఎంతోమంది అమ్మాయిల కలల రాకుమారుడిగా క్రేజ్ దక్కించుకున్న ప్రిన్స్.. ఓ వైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రముఖ రియాలిటీ షో బిగ్‌బాస్ తెలుగు మొదటి సీజన్‌లోనూ పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే తన వ్యక్తిగత జీవితంలో ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. సాయి మాచిరాజు అనే అమ్మాయితో గత నెల ప్రిన్స్ ఎవరికీ తెలియకుండా సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకున్నారు.

## 'వీడొక్కడే' రీ-రిలీజ్ రెడీ




సూర్య, తమన్నా జంటగా కొన్ని సంవత్సరాల క్రితం తెరకెక్కిన 'అయాన్' చిత్రం తమిళంలో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇదే సినిమాను తెలుగులో 'వీడొక్కడే' పేరుతో విడుదల చేయగా, ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమయ్యారు. ఇప్పటికే రీ-రిలీజ్ బుకింగ్స్ ప్రారంభించగా, జూలై 22న ఈ సినిమాను థియేటర్లలో మళ్లీ విడుదల చేయనున్నారు. గతంలో సూర్య నటించిన 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' చిత్రం పలుమార్లు రీ-రిలీజ్ అయి అద్భుతమైన వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'వీడొక్కడే' కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుందా అనే ఆసక్తి నెలకొంది. కె.వి. ఆనంద్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ప్రభు, ఆకాశ్ దీప్ సైగల్ కీలక పాత్రలు పోషించారు. హారిస్ జయరాజ్ సంగీతం అందించిన ఈ సినిమాను ఎమ్.ఎస్. గుహన్, ఎమ్. శరవణన్ నిర్మించారు.